నా కు నచ్చిన నా కథ

# పేగు కాలిన వాసన

జల్లు కురిసి వెలిసింది. వాతావరణ మంతా తడితడిగా, చలిచలిగా వుంది. ఈ క్షణమో, మరుక్షణమో, మళ్లీ చినుకు పుంజుకునేట్టుంది. పదిన్నరైనా పాసింజరు బండి రాలేదు. ఆకలిగా వుంది. అసహనంగా వుంది. దీపస్తంభాన్ని అంటిపెట్టుకుని వున్న వందలాది రెక్కల పురుగులు, నేల మీదికి దూసుకొచ్చి, ఆత్మత్యాగాలు చేసుకుంటుంటే జాలిగా వుంది.

తురాయి చెట్టు నీడన నిల్చుని వున్నాను. గాలి కెరటం కదిలినప్పుడల్లా కొమ్మలు కలవరపడుతున్నాయి. అదుముకున్న నీటిని ఆకుల వేళ్ల సందుల నుండి జారవిడుచుకుంటున్నాయి. శిరసున చినుకులు చిట్లుతున్నాయి. శరీరమంతా జలదరిస్తోంది.

వట్టాలకి అటు వక్కగా నిలిచిన జట్కా, చీకటి సముద్రంలో చిరునావలా వుంది. గుర్రం తల విదిల్చినప్పుడల్లా, దాని మెడనున్న మువ్వల పేరు కదిలి, శబ్దతరంగాలు చెవులను స్పృశించి, చెదిరిపోతున్నాయి.

సరదా పడి కొన్న మువ్వలవి. తొలి రోజుల్లో సంగీతస్వరాలను వినిపించేవి. ఇప్పుడు ఉత్త ధ్వనిని మాత్రమే వినిపించగలుగుతున్నాయి. చేతనున్న హరికెన్ లాంతరు మీద చినుకు పడి చిలికిపోయింది. పురుగుల బాధ పడలేక, చిమ్నీ చుట్టూ ఆకు చుట్టూనేమో, వేడికి మరణయాతనతో వెల్లికిలా విరుచుకుని, ఉమ్మలు చుట్టుకుపోతోందది.

రైలొస్తున్నట్టుంది. వట్టాలు వలుకుతున్నాయి. చెట్టు నీడను వదిలి వచ్చాను. కనుచూపు మేర కాంతిపుంజం కనిపించింది. వచ్చి నిలిచిన బండిలో నుంచి, ఆ ఆరుగురూ-కిరాణాకొట్టు శెట్టి, మేస్త్రమ్మా, పోలీసు, జబ్బుమనిషి గురుమూర్తీ, కాలేజీ కుర్రోడు, టైపు నేర్చుకుంటోన్న అమ్మాయీ-దిగారు. గుంపుగా చేరి, నా కోసం వెతుక్కొంటున్నారు.

ఇళ్లకి చేరాలని వాళ్లకెంత ఆత్రంగా వుందో, నేనూ అంతగానే ఆత్రపడుతున్నాను. ఆ దేహాలను ఆయా ప్రాంతాల్లో జారవిడిచేసి, చేతులు దులుపుకోవాలని వుంది.

వాళ్లు జట్కా దగ్గరికి దౌడు తీశారు. వాళ్ల వెనుగ్గా నడిచాన్నేను.

సన్నగా వర్షం మొదలైంది.

అంతా ఒకరి మీద ఒకరుగా జట్కా మధ్యలో ముడుచుక్కూర్చున్నారు, లాంతర్ని వేలాడదీసి! నేనూ జట్కా నెక్కాను. గుర్రం నడకలు పోయింది. వర్షం పుంజుకుంది.

ఊరికి దూరంగా నాలుగు మైళ్లవతల వుంది రైల్వే స్టేషన్. స్టేషన్ వరకు ఊరు ఎదగలేదు. ఎదిగే అవకాశమూ లేదు. పది, పన్నెండిళ్లతో చిన్న చిన్న గ్రామాలుగా వుందీ ప్రదేశం. కొండ ప్రాంతం కావటంతో అభివృద్ధికి ఆమడ దూరంలో వుంది. పట్నం నుండి ఒకటి రెండు బస్సులు వున్నా యిక్కడికి. అయితే వర్షకాలంలో బస్సుల జాడ కనిపించదు. మైదానాల వరకూ పరుగెత్తు కొచ్చిన బస్సులు, కొండను చూసి, గుండెలు చరుచుకుని వెనుదిరిగిపోతాయి. ఫలితంగా నా వంటి జట్కావాలాలు బతకగలుగుతున్నారు.

గత పదేళ్లుగా ఈ రోడ్డుని చూస్తున్నాన్నేను. దీంతో ముచ్చట్లాడుతున్నాను. మురిపాలు పోతున్నాను. నాకు బాగా పరిచయమున్న రోడ్డిది! ఎక్కడ ఎత్తు లున్నదీ, పల్లా లున్నదీ, గుంట లున్నదీ, అంతా కంఠోపాఠం. జట్కా నడపడంలో మెలకువలు చూపించనవసరం లేదు. అప్రయత్నంగా, అసంకల్పితంగా బండి సజావుగా సాగిపోగలుగుతుంది. నా కంటే, నా గుర్రానికి ఈ రోడ్డంతా సుపరిచితం. చిన్ననాటి స్నేహితులివి!

వాలిపిరి కొడుతోంది. గాలి వాటుకి జల్లు, జట్కా లోనికి తొంగి చూస్తోంది. ముందు క్కూర్చున్న మేస్త్రమ్మ, టైపు నేర్చుకుంటోన్న అమ్మాయీ తడిసినట్టున్నారు.

"వెధవ్వాన!" అంది మేస్త్రమ్మ.

"చలి చలి!" అన్నది అమ్మాయి.

"ఇటు రారాదా?" అన్నాడు మేస్త్రమ్మ నుద్దేశించి కిరాణా కొట్టు శెట్టి. పోలీసు వగలబడి నవ్వాడు. గురుమూర్తి దగ్గాడు. కుర్రా డెందుకో మౌనంగా వున్నాడు.

ఏడు గంటలకు రావాల్సిన పాసింజరు బండి, మూడున్నర గంటలు ఆలస్యంగా వచ్చింది. ఈ ఆలస్యం, ఈ చీకటి, ఈ వర్షం శెట్టినీ, పోలీసునీ సరదాలకూ, సరసాలకూ ఉసి గొలుపుతోంటే, పాపం! ఆ మేస్త్రమ్మనీ, అమ్మాయినీ, గురుమూర్తినీ బాధిస్తున్నట్టున్నాయి. కుర్రాడి గుండె గుబులు నేనెరుగను! నా విషాదనేపథ్యం వీళ్లెరుగరు!

ఉన్న ఊరి నుండి స్టేషన్‌కీ, స్టేషన్ నుండి వున్న ఊరికీ జట్కాలో దిగవిడిచి నందుగ్గాను, వీళ్లంతా-నెలసరి కిరాయిగా యాభై రూపాయల్ని ఒక్కొక్కరూ చెల్లిస్తారు. పైపై బేరాలు పోను, నెల తిరిగేసరికి చేతిలో రెండు వందల రూపాయిలు మాత్రమే పడతాయి. శెట్టి, పోలీసూ పైసా ఇవ్వరు. పోలీసు బాబుని కిరాయి అడిగే ధైర్యం లేదు. కిరాయిని, వడ్డీ కింద శెట్టి జమ చేసుకుంటాడు.

రెండేళ్ల క్రితం జట్కా బోల్తా పడింది. చక్రాలు విరిగిపోయాయి. గుర్రం కుంటిదైంది.

ఏ.ఎన్. జగన్నాథశర్మ

అప్పుడు శెట్టిని ఆశ్రయిస్తే ఐదు వందల రూపాయలు అప్పిచ్చాడు. అప్పిచ్చి ఆ నాడాయన వేటికీ అసలు చెల్లించలేని నా జీవితమ్మీద స్వారీ చేస్తున్నాడు.

పట్నం ఠాణాలో పోలీసు బాబు పని చేస్తాడు. పక్కనే శెట్టి కిరాయి దుకాణం. ఫర్లాంగు దూరంలో స్కూల్లో మేస్త్రమ్మ, కాలేజీలో కుర్రాడు. ఇన్‌స్టిట్యూట్‌లో టైపు నేర్చుకునే అమ్మాయి. ఆస్పత్రిలో రోజూ పరీక్ష చేసుకునే గురుమూర్తి-వీళ్లంతా ప్రతి రోజూ పట్నాన్ని పలకరించి, పరామర్శించి రాక తప్పదు. సెలవు దినాల్లో ఒకరిద్దరు తక్కువైనా, మిగిలిన వాళ్ల కోసం నా వృత్తికి సెలవంటూ దొరకదు.

బురద గుంటలో చక్రం పడింది. జట్కా తూలిపడి నిలిచింది. గుర్రం, శక్తి నంతా కూడదీసుకుని లాగుతోన్నా ఫలితం లేదు. తప్పదనిపించింది. కుర్రాణ్ని, పోలీసునీ, శెట్టినీ, జట్కాను నెట్టేందుకు కిందికి దిగమన్నాను. నలుగురమూ సాయం పడితేనే గానీ, జట్కా పైకి లేవదు.

ఇది మామూలే! వర్షకాలంలో, దారిలో ఇటువంటి అడ్డంకులు తప్పనిస రవుతాయి.

"కావాలంటే అప్పిస్తాను. బండికి మోటారు పెట్టించరాదురా?" అన్నాడు శెట్టి.

"అవున్నిజం!" అన్నాడు పోలీసు. ఆ మాటలకి బతుకు భయం కలిగిందేమో, గుర్రం వణికింది. ఒక్కసారిగా శరీరాన్ని విదిల్చింది. జట్కా ఓ అడుగు ముందుకి నడిచి, నిలిచింది.

చేతి నంటిన మట్టిని, జట్కా అద్దాలకు పూసి, వాళ్లు జట్కా నెక్కితే, మట్టి వాసనను వదుల్చుకోదలచక, నేనదే చేతుల్తో కళ్లాన్ని అందుకున్నాను. లేచింది మొదలు పడుకునేవరకూ ఇదే మట్టిలో పరుగెడతాను. దీన్ని కాదనుకునేవాణ్ని కాదు. కాదనుకుంటే పుట్టగతు లుండవు.

"దెయ్యాల వేళక్కాని ఇళ్లకి చేరమేమో?" అన్నాడు శెట్టి.

"మీరన్నది నిజం! పన్నెండు గ్యారంటీ!" అన్నాడు పోలీసు.

"మరైతే రేపు మేస్త్రమ్మ స్కూలుకి రాదు" అన్నాడు శెట్టి.

"ఆవిడ సంగతేమో గానీ, గురుమూర్తి మాత్రం రేపు ఆసుపత్రికి రాడు" అన్నాడు పోలీసు.

ఆ మాటకి కితకితలు పెట్టినట్టుగా నవ్వాడు శెట్టి.

గురుమూర్తి చావు మీద సరససంభాషణ సాగుతోంది. వస్తోన్న దగ్గునణచుకుని ఉక్కిరిబిక్కిరవుతున్నాడు గురుమూర్తి. తన ప్రాణంతో పరాచికా లాడడాన్ని అతను భరించలేకున్నాడు.

గాలివాటు తగ్గింది. వర్షం నిలిచి కురుస్తోంది. కాలవలు కట్టి, నీరు రొదగా ప్రవహిస్తోంది.

ఈ సరికి, గుడిసె నిండుగా నీరు నిలిచివుండి వుంటుంది. గిన్నెలు, బట్టలు తేలిపోయుంటాయి. అన్నం గిన్నె గిరికీలు కొడుతూ వుంటుంది. వల్లంలో వున్న గుడిసె మీద తల్లి గంగకి ఎల్లల్లేని ప్రేమ మరి!

ఆకలిని అణగార్చుకున్నా, అలుపును మరిచిపోయేందుకు, గాఢంగా నిద్రించేందుక్కూడా అవకాశం లేదు. ఏటవాలుగా



'కథ-అచ్చయితే చాలు' అనుకున్న రోజుల్నుంచి 'ఈ కథకి బహుమతి వస్తే బాగుణ్ను. ఖర్చుల్నించి గట్టెక్కచ్చు'-అనుకుంటోన్న రోజుల్లో రాసిన కథ 'పేగు కాలిన వాసన'. ఈ కథకి నిజంగా ఇదే నేపథ్యం. ఈ కథతోనే '1989 రంజని-నందివాడ భీమారావు అవార్డు కథల పోటీ'లో పాల్గొన్నాను. ప్రథమబహుమతి రు. 1,116/లు అందుకున్నాను. ఖర్చులు గట్టెక్కటంతో పాటు, ఈ కథకి మంచి పేరు కూడా వచ్చింది. ఎంత పేరు వచ్చిందంటే-మా ఇంటి పేరు 'పేగు కాలిన వాసన' అయిపోయి, నన్నంతా 'పేగు కాలిన వాసన జగన్నాథశర్మ' అని పిలుస్తున్నారు.

ఫస్ట్ పర్సన్‌లో రాసిన కథ ఇది. ఇందులో హీరో నేనే! ఇది నా జీవితమే! నేను కర్రల మిల్లులో పనిచేస్తోన్నప్పటి రోజుల్నీ, అనుభవాల్నే కథగా రాశాను.

ఇంటర్మీడియెట్ పూర్తి చేసి, అరవై రూపాయలకి కర్రల మిల్లులో గుమాస్తాగా చేరినప్పటి జ్ఞాపకాలు, దరిద్రాలు, ఆశలు, ఆశయాలే దీని కథావస్తువు. తెలియని జీవితం కన్నా తెలిసిన జీవితం రాయడం సుఖం. ఆ సుఖంతోనే ఈ కథని హాయిహాయిగా బాధబాధగా రాశాను. సుమారుగా పన్నెండు-పదమూడేళ్ల క్రితం రాసిన కథ ఇది. అప్పటికీ, ఇప్పటికీ కూడా ఎందులోనూ మార్పుల్లేవు. అయితే 'మార్పు' రావాలని కోరుకుంటున్నాను. ఆ నమ్మకంతోనే ఈ కథని ముగించాను కూడా.

నాకు కన్నీళ్లంటే ఇష్టం. అంటే-అవతలివారిని ఏడిపించాలనీ, వారు ఏడుస్తోంటే చూసి ఆనందించాలనీ కాదు. ఏడ్చే ఏ జీవినైనా ఆ క్షణం నేను నమ్ముతాను. నటించినా సరే-ఆ క్షణాలు నిజమని నా అభిప్రాయం. అందుకే కన్నీళ్లంటే నాకు చాలా చాలా ఇష్టం. ఆ ఇష్టంతోనే నేను చాలా కథలు రాశాను, రాస్తున్నాను.

'పేగు కాలిన వాసన' కథతోనే ఓ ప్రముఖవారపత్రిక 'ఈ వారం కథ' శీర్షిక ప్రారంభమైంది. పైగా ఈ కథ చాలా సంకలనాల్లో చోటు చేసుకుంది. ఏడెనిమిది భాషల్లోకి అనువదితమైంది కూడా. దీన్ని చాలామంది చాలా బాగా మెచ్చుకున్నారు. వాళ్లతో పాటు నా కథని నేనూ మెచ్చుకున్నాను. అందుకే దీన్ని 'నాకు నచ్చిన నా కథ' అంటాను.

రచయిత

నిలిచిన జట్కాలోనే, జారుడు బల్ల మీది వాటంలా విశ్రాంతిని ఆశించాలి.

అత్తమ్మ వుంటే గుడిసెలోని నీటిని తోడి పారేసేది. ఏ వేళనైనా మంచుముద్దలా పిడికెడు అన్నాన్ని కంచంలో వుంచేది. మామయ్య చనిపోవడంతో అత్తమ్మ లేకపోయింది. పట్టెడన్నం కోసం, శరీరాన్ని ఎరజూపుతూ, పిచ్చితల్లి లేచిపోవాల్సివచ్చింది. ఎవర్ని అల్లుకుని, ఎక్కడ ఆకలి తీర్చుకొంటోందో ఏమో!

రాయి మీంచి చక్రం నడిచినట్టుంది. జట్కా తూలిపడి నిలదొక్కుకుంది. అంతా ఒక్కసారిగా అరిచి సద్దుమణిగారు.

"కళ్లు మూసుకున్నావేట్రా బాబూ?" అడిగాడు శెట్టి.

"లేదు, రోడ్డు మూసుకుపోయింది" అన్నాను జవాబుగా.

"జాగ్రత్తరా బాబూ! రేపు మినిస్టరు గారొస్తున్నారు. బందోబస్తు కెళ్లాలి" అన్నాడు పోలీసు.

అతనికి బదులు పలకలేదు. అసలా పోలీసుతో మాట్లాడాలంటేనే అసహ్యం! అతను చనిపోతే బాగున్ననుకుంటాను. పట్నంలో ఏదో ఒక దొమ్మిలో ఎవరో ఒకరు పోలీసుని చంపినట్టు వార్త రాకూడదూ? అనిపిస్తుంది. అతని మీద ఎందుకనో అలవి మాలిన కసి!

గురుమూర్తి పెద్దగా ఆయాసపడుతున్నాడు. బుసలు కొడుతున్నాడు. చచ్చిపోతాడేమో! అతగాడి శవాన్ని, ఇంటికి అప్పజెబుతాననిపించింది.

శెట్టిని హత్య చేయాలని వుంది. మేస్త్రమ్మను తిట్టిపోయాలని వుంది. టైపు నేర్చుకుంటోన్న అమ్మాయిని తన్ని ఇంట్లో కూర్చోబెట్టాలని వుంది. ఎందుకు? ఎందు కంటే జవాబు లేదు. ఈ ముఖాల్ని చూస్తూసి, వీటితో విసిగిపోయుంటాను. బతుకులో కొత్తదనం లేదనిపించడం కూడా ఈ ఆవేశానికీ, అసహనానికీ కారణం కావచ్చును.

మొహం మొత్తేటట్టు జీవించడం ఇష్టం లేకపోతోంది. ఏదో కావాలనిపిస్తోంది.

ఈ అనుభవం నాకు కొత్తది కాదు. ఈ బాధా సరికొత్తది కాదు. బుద్దెరిగిన నాటి నుంచీ నేనిలాగే ఆలోచనలు పోతున్నాను.

అప్పుడూ అంతే, ఇప్పుడూ ఇంతే!

అమ్మను ఆట పట్టించిన రోజుల్నీ, నాన్నతో దోబూచులాడిన వేళల్నీ, అక్కను గిల్లి అల్లరి చేసిన సంఘటనల్నీ తలచుకుంటుంటే, ఈ నాడవి, అందంగా వుండి అందరాని అనుభూతులనిపించినా, ఒక నాడవి రోత పుట్టించాయి. భయాన్ని కలిగించాయి. పరిస్థితుల నుండీ, పల్లె పట్టు నుండీ పారిపోయేలా చేశాయి.

నా బాల్యం, నన్ను నానారకాలుగా హింసించింది. నన్ను ముక్కముక్కలు చేసింది. నన్నెదగనీయ లేదది. కళ్లకి కలలు ముసుగేసి నన్ను నా నుండి కనుమరుగు చేసింది.

నాన్న కర్రల మిల్లులో పని చేసేవాడు. 'కటర్'గా వృత్తిని నిర్వహించేవాడు. నిక్కరూ, బనియనూ ధరించి, తోలు పట్టా నొకదాన్ని గుండెల మీద కవచంలా వుంచుకుని పెద్ద పెద్ద దుంగల్ని చీల్చి చెండాడేవాడు.

కర్రను కోసే వేళ రంపపు ధ్వని "అమ్మకి దండం! నాన్నకి గండం!" అని పల్లె వేసేది. ఆ పాటలతో దుంగల మీంచి దూకుతూ ఆటలాడుకునేవాణ్ని. జారిపోతున్న నిక్కర్ని ఎగదోసుకుంటూ, జుబ్బాను సర్దుకొంటూ జులాయిగా వుండేవాణ్ని.

అమ్మ, కర్ర పొట్టును గోనె సంచుల్లో నింపుతోండేది. సంచిలో పొట్టును కుక్కి కుక్కి నింపడంలో నా సహాయాన్ని అర్థించేది.

"ఆ గెంతులేవో, ఈ గోనె సంచీ మీద గెంతరాదురా?" అనేది. బతిమిలాడేది. అందక పరుగెత్తే నన్ను అంది పుచ్చుకుని, పొట్టు గుట్ట మీదకి లాక్కొచ్చేది. జల్లులా కురుస్తోన్న పొట్టులో పొర్లి పొర్లి, మనిషంతా పొట్టుమయమైన తర్వాత 'పగటివేషగాడిలా వున్నావు' అన్న కితాబు లభిస్తే అమ్మ నవ్వుడు ఆదుకునేవాణ్ని. బుగ్గల్ని పొంగించి హనుమంతు ణ్ననుకుని పొట్టు బస్తా పై చిందు లేసేవాణ్ని. అలా నింపిన పొట్టు బస్తాకి అమ్మకి పావలా లభించేది. అందుకోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆమె నర్తించడాన్ని చూసేవాణ్ని. బడి వేళ వరకు అమ్మకు అండగా వుండి, ఆ తర్వాత నేను బడికి పయనమైతే, అమ్మొక్కర్తీ ఆకాశాన్ని అందుకోవాలన్నట్టుగా ఎగిరి గంతులేసేది. తోడుగా అక్కను మాత్రం రమ్మనమనేది కాదు. అక్క గంతులేయడాన్ని, అక్కడంతా ఆత్రుతగా చూడడం గమనించి నాన్న వద్దన్నాడు.

అక్క, దుంగల మీది బెరళ్లను తీసి తట్టలో వేసుకునేది. మంచుకీ, వర్షానికీ తడిసిన దుంగల మీద బెరళ్లను తీయడంలో అక్క ఎంతగానో శ్రమించేది. గోళ్లలో పేళ్లు గుచ్చుకున్నా ఖాతరు చేసేది కాదు. ఒక్కొక్కప్పుడు బెరళ్ల పదును జెర్రలనూ, తేళ్లనూ చూసి, బెంబేలు పడి రక్షణగా నన్ను కేకేసేది. చీమల్ని చంపినట్టుగా నేను వాటిని చంపుతోంటే, చేయి జాచి, నన్ను దగ్గరగా తీసుకునే దక్క. మెచ్చుకోలుగా నా జుత్తు నిమిరేది. తోడుంటాననీ, బడికి వెళ్లననీ



## ప్రియుడి నిర్వాకం

ఇటీవలే బాలీవుడ్‌లోని ఓ జంట సల్మాన్-ఐశ్వర్య విపరీతపరిస్థితుల్లో విడిపోయిన సంగతి అందరికీ తెలుసు. ఇప్పుడు మరో జంట గొడవ పడబోతూంది. సెక్సీ డాన్సర్‌గా పేరు పడిన కశ్మీరాషాకు ఓ అమెరికన్ బాయ్ ఫ్రెండున్నాడు. అతని పేరు బ్రాడ్. ఆమెతో పాటే మాటింగులకూ వెళుతుంటాడు, ఆమె ఎక్కడి కెళితే అక్కడికి. అట్లా బాంగ్‌కాక్‌లో జరుగుతున్న 'జానషీన్' మాటింగులకూ వెళ్లాడు. అక్కడ తన ప్రియురాలైన కశ్మీరాషాకు, చిత్రంలోని ప్రియుడైన యష్‌టోంక్‌తో ముద్దు దృశ్యాలుండటం గమనించాడు. కశ్మీరకు ఉల్లిపాయల వాసనంటే పడదు. అవి తిన్న రోజు దగ్గరికి రానీయకపోవటం బ్రాడ్ అనుభవం. తరచూ ముద్దులు పెట్టుకునే దృశ్యాలు సహించలేని బ్రాడ్, యష్‌ను చాటుకు పిలిచి ముద్దు సీనుల్లో నటించే ముందు బోలెడన్ని ఉల్లిపాయలు తినమని సలహా ఇచ్చాట్ట. మరి ఈ వ్యవహారం ఎట్లా మలుపు తిరుగుతుందోనని బాలీవుడ్ జనం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.

ఎస్.

మొరాయిస్తే "వెళ్లి రారా!" అని ప్రాధేయపడేది.

వాటి మంచే అమ్మ దగ్గడం ప్రారంభించింది. దగ్గి దగ్గి గుండెలు తోడేసినట్టు గిలగిలా కొట్టుకునేది. కెళ్లలు కెళ్లలుగా కఫాన్ని కక్కుతో కళ్లిపోయేది. రోజుకి ఆరేడు బస్తాల్లో పొట్టును కూరగలిగే అమ్మ, రెండు మూడు బస్తాల్లో మాత్రమే కూరగలిగి, డీలా చెందేది. చేతిలో రూపాయి కూడా వడని తన శ్రమని వెరకొట్టుకునేది. బడికి పోననీ, బస్తాల్లో పొట్టు కూరుతాననీ మొండికేసే నన్ను తిట్టీ, కొట్టీ బడికి పొమ్మంపేది.

బడి వదిలిన తర్వాత మిల్లులో దుంగల మీద కూర్చొని పాఠాల్ని బట్టీ వట్టేవాణ్ని. అక్కడక్కడ అక్క తచ్చాడుతూ వుండేది.

అక్కనేదో పురుగు కరిచి దుంగల్లోకి పారిపోయిందో రోజు. పెద్దగా కేకేసి అక్కడ నిలువునా కూలిపోయిందామె. మాట్లాడదు, మెలికలు తిరిగిపోతోంది. కరిచింది ఏమిటన్నది అంతు చిక్కలేదు. పాము కాటేసిందేమోనని అంతా భయపడ్డాం. కాసేపటికి తేరుకుని అక్క కాదన్నది. ఆ పురుగు కందిరీగలా వున్నదన్నది. తనని కరిచి దుంగ వగులులోనికి జారిపోయిందన్నది. కసి రేగి వగులులో కళ్లుంచి తీక్షణంగా చూశాన్నేను. ఏదీ కనిపించలేదు. వగులులో వేళ్లు జొనిపి, దుంగంబడి నడిచాను. పురుగు దొరికితే పిసికి పారేద్దామన్నంత కక్ష రేగింది.

నోటు పుస్తకాల్లేక నోట్సు రాసుకునేవాణ్ని కాదు. ఫలితంగా మేష్టారితో చింత బరికెతో దెబ్బలు తినాల్సి వచ్చేది. రక్తం చిప్పిల్లిన చేతుల్ని ఉమ్ము తడిజేసుకుని వూరుకునేవాణ్ని తప్ప, ఆ ఊసెవరికీ తెలియనిచ్చేవాణ్ని కాదు. అయితే నాన్నకీ సంగతి తెలిసింది. తెలిసి యజమాని ఇచ్చే యాభై రూపాయిల కోసం కుడి చేతి చూపుడు వేలిని పోగొట్టుకున్నాడు. రంపానికి ఆ వేలిని అంకితం చేశాడు.

దుంగల మీది పుట్టగొడుగుల్ని తొలగిస్తో కూర్చొన్న నా దగ్గరగా వచ్చి చేతిలో వది నోటు ఉంచాడు. "వెళ్లి పుస్తకాలు కొనుక్కో" అన్నాడు.

ఆ రాత్రి "ఎంత వని చేశావయ్యా?" అని తాగొచ్చిన నాన్నని అమ్మ నిందిస్తే-"నా కోసం నేమీ వని చేయలేదే! నన్ను నమ్ము" అన్నాడు. "చదువుకుని వాణ్ణయినా బాగువడనీ" అన్నాడు. నన్ను కాటి సీను వద్యాలు వినిపించమన్నాడు. ఎప్పుడూ లేనిది, ఆ నాడెందుకో ఆ వద్యాల్ని రాగయుక్తంగా నాన్నకి వినిపించాలనిపించింది.

ఏమరుపాటునున్న అక్కను గిల్లి, పురుగని అల్లరి చేసినా, దొరికితే కాటి సీను వద్యాల్ని వినిపించమంటాడని పెరట్లో చెట్ల మీదా, గుబురుల వెనుకా దాగి నాన్నతో దోబూచులాడినా, అదంతా నాకు నాటకీయంగానే వుండేది, సహజమనిపించేది కాదు.

అమ్మ దగ్గు విషాదం! నాన్న త్యాగం విషాదం! అక్క చితుకు లేరుకోవటం విషాదం! విషాదాల్లో సరదాలాడడం కృత్రిమం కాక మరేమిటి?

వదో తరగతి పాసయ్యాను. నన్ను చూసి నా వాళ్లంతా సంబరవడ్డారు. మిల్లు యజమాని దగ్గరకు తీసుకువెళ్లి, నేను వదో తరగతి పాసయ్యాననేది చెప్పాడు.

"పై చదువులు చదివిస్తావా?" అని అడిగిన యజమానితో, "ఈ చదువుకే రెక్కలు ముక్కలయ్యాయి" అనన్నాడు నాన్న.

"చదివిన చదువు చాలు! దయ తలచి తమరు చిన్న నౌకరీ కల్పించండి. వాడి పొట్టకి వాడు సంపాదించుకుంటే అదే వదివేలు" అన్నది అమ్మ.

కాదనలేదు యజమాని. కర్రల కొలతలు చూసే వని నాకవ్పగించాడు. నెలకి యాభై రూపాయిల జీతమని చెప్పాడు.

అయితే ఆ మిల్లులో నౌకరీ నాకిష్టం లేకపోయింది. రాకాసిలోయలో నేను జీవించలేననిపించింది.

దగ్గు రూపేణా అమ్మను అణగారుస్తోన్న జబ్బు, అక్కని కాటేసిన విషవ్పురుగు, నాన్న వేళ్లని కొరికేస్తోన్న కోరల కత్తి-అన్నీ ఆ మిల్లు యజమానని నాకు తెలిసీతెలియడంతో, ఒక్క క్షణం కూడా అక్కడ నిలువలేననిపించింది. వాడికి దూరంగా పోవాలనుకున్నాను. వరుగెత్తాను.

జట్కావాలా నొకతన్ని ఆదరవు చేసుకుని, నాన్నతో తెగతెంపులు చేసుకుని వున్న అత్తమ్మ ఊరికి వయనమయ్యాను. కన్నవాళ్లకీ, పుట్టి పెరిగిన ఊరికీ దూరమయ్యాను.

"ఆపావు!" అన్నది టైపు నేర్చుకుంటోన్న అమ్మాయి. ఆ పిల్ల ఇల్లు దగ్గర వడింది. కళ్లాన్ని బిగించనవసరం లేకపోయింది. గుర్రం ఆగిపోయింది.

ఓణీని నిండుగా కప్పుకుని, ఆ అమ్మాయి కిందికి దూకడంతో, నేల మీది నీరు పైకి చిమ్మింది. లాంతరు వెలుగులో నీటిచుక్కలు ముత్యాల్లా మెరిశాయి.

జట్కా కదలనుందో లేదో, వరుగు లాంటి నడకతో ఓ వ్యక్తి ఎదురొచ్చాడు. అతను నిక్కరు, లాల్చీలో వున్నాడు. పూర్తిగా తడిసి ముద్దయి వున్నాడు. యాబయ్యేళ్ల వయసుంటుందతనికి. ఫలానా చోటికని చెప్పి, జట్కా ఎక్కబోయాడు. చేతి నందించి, అతన్ని మీదికి లాక్కున్నాను. మేష్టమ్మ వక్కన చతికిలబడి స్థిరంగా కూర్చున్నానని నిర్ధారించుకున్న తర్వాత

## హీరో సరదా!

'తుమ్ బిన్' ఫేమ్ ప్రియాంశుచటర్జీ తీరికగా వున్నప్పుడు లేదా మేకప్ చేసుకుంటున్నప్పుడు, చిలిపి వనులు చేస్తుంటాడు. ఈ మధ్య అసిస్టెంట్ డైరెక్టర్ ఒకరు సంజయ్‌సూరి కోసం మేకప్ వాన్ దగ్గరికి వస్తే, వానులో అటువైపున్నాడని చెప్పాడు ప్రియాంశు. అతనక్కడికి వెళ్లబోతుండగా, ప్రియాంశు, సంజయ్‌కు సైగ చేసి మధ్య వున్న మరో తలుపు గుండా అటెళ్లిపోయి కూర్చున్నాడు. సంజయ్ ఇటొచ్చేశాడు. లోపలికి వెళ్లిన అసిస్టెంట్ డైరెక్టర్, అక్కడ కూడా ప్రియాంశునే చూసి, దయ్యాన్ని చూసినట్లుగా ఉలిక్కిపడ్డాట్ట. మళ్లీ వానులో ఆ చివరికెళ్లి ప్రియాంశును, హీరోయిన్ సందలీసిన్హా కోసం అడిగితే, మనోజ్‌బాజ్‌పాయితో వుందని చెప్పాట్ట. అతనక్కడి కెళితే, అక్కడ కూడా అట్లాంటి షాకే తగిలిందట. తరువాత సర్దుకుని సారీలు చెప్పుకున్నా ముందైతే గేమ్సాడాడని తిట్టుకున్నాట్ట ఆ అసిస్టెంట్ డైరెక్టర్.

ఎస్.



గానీ అతను నా చేతి ఆసరాను వీడలేదు. అప్పుడతని చేతి వేళ్ల వైపు చూశాను. చూసి పొంగిపోయాను. అతని కుడి చేతికి బొటనవేలు లేదు. ఈ వయసులో ఈ దుస్తుల్లో నాన్న అచ్చం ఇలాగే వుంటాడనిపించింది. నాన్నే నా పక్కన జట్కాలో కొలువు దీరాడనిపించింది. ఆనందం కలిగింది. నాకు మరింత సమీపంగా అతన్ని ముందుకి రమ్మన్నాను. జరిగొచ్చాడతను. కల్లు వాసన వేశాడు. సంబరపడ్డాను.

జడివాన జలతారు తీవె లనిపించింది. చలిగాలి నులి వెచ్చననిపించింది. అసహనం, అసహ్యాలూ గుండెల్లోంచి ఎగిరిపోయి, హాయి హాయనిపించింది. జట్కాలోని వారి నంతా తిరునాళ్లకి తీసుకుపోతున్నట్టుగా వుంది. చేరువున నాన్న వున్నాడన్న భావన, చెప్పలేని అనుభూతి అనిపించింది. చర్నాకోలను జళిపించాను. గుర్రం పరుగు శరవేగమైంది.

నాన్న లాంటి వ్యక్తిని, ఏ వివరాలూ అడగదలచలేదు. వివరాలు తెలుసుకుని ఆయన నాన్న కాదన్న నిజాన్ని అంగీకరించదలచలేదు. చలికి వణకుతూన్న అతని చుట్టూ చేతులుంచి హుషారయ్యాను.

ఇప్పుడెందుకో మేష్టమ్మకు నమస్కరించాలని వుంది. కాలేజీ కుర్రాణ్ని అనునయించాలని వుంది. గురుమూర్తి నిండు నూరేళ్లూ బతకాలని వుంది. పోలీసు మీద పగ లేదు. శెట్టిని హత్య చేయాలనీ లేదు. మేష్టమ్మను ఆట పట్టిస్తూ శెట్టి మాట్లాడితే బాగుణ్నని వుంది. పోలీసు పగలబడి నవ్వితే కలిసి నవ్వాలని వుంది. అణువణువూ అందంగా, ఆనందంగా వుందనిపించింది. ఈల వేసి పాట పాడాలనిపించింది.

గొంతెత్తాను. బతుకంతా పాటగా సాగిపోయింది.

ఎవరిళ్ల దగ్గర వాళ్లు దిగిపోయారు. నాన్న లాంటి వ్యక్తి కూడా నన్ను విడిచి దిగి వెళ్లిపోయాడు. దిగి వెళ్లిపోతూ అతను కిరాయిగా రూపాయి నోటును ననా కందివ్వనుంటే, "వద్దు నాన్నా!" అన్నాను.

నవ్వి జోగుతూ వెళ్లిపోయాడతను. నన్ను దీవించినట్టుగా చేతినెత్తి గాలిలో ఊపాడు. ఆలోచింపజేశాడు.

గడిచిన పదేళ్లలో ఏదో ఓ అవసరానిగ్గాను చేతులకున్న పదివేళ్లనీ నాన్న పోగొట్టుకుని వుంటాడు. మొండి చేతులతో దుంగల్ని నెడుతూ అమ్మో, అక్కో తినిపించ గలిగితేనే అన్నం ముద్దని నోటికి అందుకోగలుగుతూ వుండి వుంటాడు. దగ్గు జబ్బుతో అమ్మ శల్యమై వుంటుంది. పొట్టు బస్తాలో తనని తానే కుక్కుకోగలిగే స్థితికి చేరుకుని వుంటుంది. అక్కను ఏ తేళ్లు కుట్టాయో? ఏ పాములు కరిచాయో? ఏ పేళ్లలో ప్రాణాల్ని బలి పెడుతుందో ఏమో!

నా వాళ్లంతా ఎలా వున్నారో? ఏమై వున్నారో?

ఏ దృశ్యాలకు భయపడి, ఏ జీవితాల్ని అసహ్యించుకుని, ఎవరికి దూరంగా పారిపోదలచానో, అది నాకు సాధ్యం కాలేదు. ఎల్లెడలా ఒకటే దృశ్యం! ఒకటే జీవితం! రాకాసిలోయ అంతటా వ్యాపించి వుంది. క్రూరమృగాలు, మారణాయుధాలు, మంత్రతంత్రాలన్నీ నాలాంటి కుటుంబికుల కోసమే పొంచి వున్నాయనిపించింది.

నా వాళ్లను నేను రక్షించుకోవాలి! అందుకు సన్నద్ధం కావాలనుకున్నాను. కొరడాను విసిరి, జట్కాను మా ఊరి వైపు పరుగు దీయించాను. ఈ దీర్ఘరాత్రిలో, మైళ్ల దూరంలో నున్న మా ఇంటికి ఈ జట్కాలో నేను చేరుకోగలనో లేదో! కానీ, చేరుకోవాలన్న దృఢసంకల్పం నాలో వుంది!! ■

## ఆఘ్రాణ నిపుణురాలు!

ఇంట్లోనైనా, ఫైవ్ స్టార్ హోటళ్లలోనైనా వండినవి రుచి చూసి అన్నీ కుదిరాయి, అద్భుతంగా వచ్చాయనుకున్న తరువాతే వడ్డనకి సిద్ధం చేస్తారు. ఇక పెర్ఫ్యూమ్స్ తయారుచేసే ప్రసిద్ధ సంస్థలలో తమ ఉత్పాదనలని పరీక్షించడానికి టేస్టర్లలాగా ఓడర్ జడ్జీలు ఉంటారు. శరీరపు దుర్వాసనని పోగొట్టే డియోడరెంట్‌లని ఉత్పత్తి చేసే కంపెనీలు వాటిని వినియోగదారులమీద శాంపిల్‌గా ప్రయోగించి ఓకే అనుకున్న తర్వాతే తమకి ఢోకా ఉండ దనుకుంటాయి.

అమెరికాలోని సిన్‌సినాటి నగరంలో ఉన్న హిల్‌టాప్ లాబ్‌లో పనిచేసే ఆఘ్రాణ నిపుణురాలు శ్రీమతి బెట్టీస్ లయన్స్ ఇప్పుడు గొప్ప డిమాండ్‌లో ఉన్నారు. అక్కడ డియోడరెంట్లు తయారుచేసే ప్రముఖ కంపెనీలు తమ ఉత్పాదన నాణ్యతని పరీక్షించడానికి డాలర్లు గుమ్మరించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఆవిడ పరీక్షచేసే పద్ధతి-- స్వేదం కారణంగా దుర్వాసన పుట్టే పురుషుల బాహుమూలాలలో డియోడరెంట్ స్ప్రే చేసి కొద్దిక్షణాల తర్వాత స్ప్రే చేసినచోట వాసన చూడడమే. దుర్వాసన మాయమై పరిమళం వెదజల్లబడుతోందని ఆవిడ సర్టిఫై చేస్తే చాలు... ఆ కంపెనీ పంట పండినట్లే.

అ. నైపుణ్యా

